క్లుప్తంగా

ఘనంగా తీజ్ వేడుకలు



ధర్పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం తీజ్ పండుగను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. మద్దూల్‌తండా తీజ్ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ, భూపతి రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువతులు వెదురు బుట్టలో పెరిగిన గోధుమ మొలకలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. నాయకులు బాలరాజ్, తండావాసులు పాల్గొన్నారు.

బస్ డ్రైవర్లకు శిక్షణ



ఖలీల్‌వాడి: నగరంలోని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో గురువారం బస్ డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ ఆర్ఎం(ఆపరేషన్) సరస్వతి మాట్లాడుతూ.. బస్సు డ్రైవర్లకు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ ఇచ్చిన చోళ మండల్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ జికెవీ సుబ్బారావు, ఫిజియో థెరపిస్టు అక్షయబాల, టీమ్‌లీడర్ సుందర్‌రాజన్, ట్రైనర్లను ఆర్టీసీ సిబ్బంది సన్మానించారు.

తెగిన రోడ్డు పరిశీలన



నిజామాబాద్ సిటీ: మాధవ్‌నగర్ రైల్వేగేట్ వద్ద తెగిన రోడ్డును గురువారం నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ఆర్‌అండ్‌బీ మంత్రిగా ఉండి జిల్లాలో రోడ్లు కొట్టుకుపోతున్న ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. వెంటనే రోడ్డును బాగు చేయాలన్నారు. నాయకులు ముప్పగంగా రెడ్డి, శేఖర్‌గౌడ్, నరేష్, అనిల్‌రెడ్డి, వినోద్, ఆనంద్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

నిజామాబాద్‌అర్బన్: టీచర్ల సర్దుబాటులో నిబంధనలు పాటించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి రాజన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సర్దుబాటు జాబితాలు ప్రకటించాలన్నారు.

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి



సుభాష్‌నగర్: తమ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ – రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వర్షంలోనూ పెద్దసంఖ్యలో పెన్షనర్లు తరలివచ్చి అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, సుదర్శన్ రాజ్, మదన్మోహన్, జార్జ్, భోజారావు, వీరయ్య, ప్రసాద్‌రావు, హన్మండ్లు, లక్ష్మీనారాయణ, రాధాకిషన్ పాల్గొన్నారు.

పీవీ విగ్రహావిష్కరణకు ఆహ్వానం



నిజామాబాద్ సిటీ: మాజీ ప్రధాని పీవీ నరసింహరావు కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పీవీ కుమారుడు పీవీ ప్రభాకర్‌రావులను గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు కలిశారు. నిజామాబాద్‌లో బోర్గాం(పీ) చౌరస్తాలో త్వరలో ఆవిష్కరించనున్న పీవీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వారిని ఆహ్వానించారు. సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: మణిపూర్‌లో మహిళలపై జరిగిన ఘటనలో కారకులపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు. మహిళలపై జరిగిన దుర్మార్గానికి ప్రధాని నైతిక బాధ్యత వహించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పిట్ల రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.

అధ్వానంగా నగర రోడ్లు

- గుంతలు తేలిన రహదారులతో వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



సాయినగర్‌లో బీటీరోడ్డుపై నిలిచిన వర్షపునీరు

నిజామాబాద్‌నాగారం: గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నగర రోడ్లు అధ్వానంగా మారాయి. ముఖ్యంగా కాలనీల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సీసీ, బీటీ, మట్టి రోడ్లు మరింత అధ్వానంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా నగర పాలకవర్గం అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత పాటించకపోవడంతో..

నగరంలో అసలే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్లేశారు. దీంతో చంద్రశేఖర్‌కాలనీ, సాయినగర్, కంఠేశ్వర్, గౌతంనగర్, సాయినగర్, గాయత్రినగర్, ఆర్యనగర్, వినాయక్‌నగర్, తదితర ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. ఈక్రమంలో వర్షాలు పడడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయి. రోడ్లపైనే వర్షపు నీరు నిలిచి ఉండడంతో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు సాగించడానికి నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని నగర ప్రజలు, వాహనాదారులు కోరుతున్నారు.



గుంతలమయంగా మారిన గాయత్రినగర్‌రోడ్డు



ఆర్యనగర్‌లో..

అవి కాళేశ్వరం నీళ్లు కావు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి

సిరికొండ: జక్రాన్‌పల్లి మండలం చింతలూరు వద్ద వాగులో పైపులైన్ ద్వారా వదిలినవి కాళేశ్వరం నీళ్లు కావని, ప్రజలను మభ్యపెట్టడానికే అలా ప్రకటించారని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అరికెల నర్సారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్యాకేజీ 21లో భాగంగా గుత్ప అలీసాగర్ లిఫ్ట్ ద్వారా నిజాంసాగర్ కెనాల్ నుంచి నీళ్ల సరఫరా చేసి కాళేశ్వరం నీళ్లు అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ వద్దని చెప్పలేదని, ఆయన మాటలను వక్రీకరిస్తున్నారని దుయ్యబట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు రవి, జిల్లా అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ధర్పల్లి మండలాధ్యక్షుడు చిన్న బాలరాజు, నరేష్, భూషణ్, రవికుమార్, భాస్కర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఆసిఫ్, దిగంబర్ పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి



నిజామాబాద్‌అర్బన్: ఆగష్టు రెండో వారంలో ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రానున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కుడాల ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షులుగా పోచన్న, మారుతి ఎన్నికయ్యారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ధర్పల్లిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

డిచ్‌పల్లి/ధర్పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ సహా పలు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. డిచ్‌పల్లిలో జీపీ కార్మికులు గురువారం సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించి, స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ధర్పల్లిలో కార్మికుల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మద్దతు తెలిపారు. మోపాల్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు, కారోబార్లు చేపట్టిన సమ్మెకు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కులస్‌పూర్ గ్రామంలో సీసీ, బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలనిని సర్పంచ్ కర్ల మమత సాయిరెడ్డి కోరారు. గురువారం ఆర్‌అండ్‌బీ అధికారులు గ్రామంలో రోడ్లను పరిశీలించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరులో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అధికారులు సుధీర్, మనోహర్, నాయకులు కన్నీరాం, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

డ్యాన్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో గురువారం డ్యాన్స్‌స్పోర్ట్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ధర్పల్లి జెడ్పీటీసీ, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ మోహన్ హాజరై, మాట్లాడారు. ఇందూర్ యువకులు డ్యాన్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం లోగోను ఆవిష్కరించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, తెలంగాణ డ్యాన్స్‌స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పతనం మొదలైంది



సుభాష్‌నగర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం మొదలైందని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్ సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ నగరంలోని ధర్నాచౌక్‌లో గురువారం బీజేపీ నేతలు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యంపై పోరాటం చేస్తున్న కిషన్‌రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడతామని, హామీలు అమలుచేయడం చేతకాకుంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, సుక్క మధు, మాస్టర్ శంకర్, సుధీర్, వినోద్‌రెడ్డి, పంచరెడ్డి శ్రీధర్, మీసేవ శ్రీనివాస్, రోషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు. కిషన్‌రెడ్డి అరెస్ట్ సరికాదని బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి స్వామి యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంక్షిప్తం

ఇంటింటికీ మొక్కల పంపిణీ



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం సర్పంచ్ బొబ్బిలి రాజు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. వీడీసీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శరణ్య, కారోబార్ సాయి పాల్గొన్నారు.

అధికారి ఇంట్లో కార్మికుడి విధులు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జోన్–3లో అధికారి కిందిస్థాయి కార్మికులతో ఇంటి పనులు చేయించుకుంటున్నారు. ఈ నెల 19న బుధవారం మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక పర్యటనకు వచ్చిన విషయం తెలిసిన జోన్–3లో ఓ కిందిస్థాయి అధికారి కార్మికుడితో దర్జాగా ఇంటిపనులు చేయించుకున్నారు. పనులు చేయకుంటే జీతం కట్ చేస్తాడని బెదిరింపులకు పాల్పడ్డట్లు తెలిసింది. దీంతో కార్మికుడి సదరు అధికారి కొడుకును నిత్యం బైక్‌పై ప్రత్యేక తరగతులను తీసుకువెళ్లడం, తీసుకురావడం జరుగుతుంది. ఈ విషయం కమిషనర్‌కు తెలిస్తే ఏ విధంగా స్పందిస్తారో తెలియాల్సి ఉంది.

కమిషనర్‌కు శుభాకాంక్షల వెల్లువ



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మంద మకరందుకు గురువారం టీఎస్ డబ్ల్యూసీడీసీ చైర్‌పర్సన్ ఆకుల లలిత శుభాకాంక్షలు తెలిపారు. మహిళ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ, బంటునిర్మల ఉన్నారు. అలాగే నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డికి సైతం శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మకరందు, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు.

సుభాష్‌నగర్: ఇటీవల బదిలీపై వచ్చిన అదనపు కలెక్టర్ యాదిరెడ్డిని ఎంప్లాయీస్ జేఏసీ, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి, స్వాగతం పలికారు.

నేడు పోక్సోపై సెమినార్

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నేడు పోక్సోపై సెమినార్ నిర్వహించనున్నట్లు నిజామాబాద్ లీగల్ సెల్ ఆథారిటీ, జిల్లా జడ్జి సునీతా కుంచాల ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారులపై ఆత్యాచారాలపై లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన లఘుచిత్రం ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

నేడు ఉత్తమ విద్యార్థులకు అవార్డులు

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో వివిధ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నేడు అవార్డుల అందజేయనున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్‌సింగ్ గురువారం తెలిపారు.

వైద్యుల నిరసన



నిజామాబాద్ సిటీ: క్వాక్‌లకు శిక్షణ ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని జూనియర్ డాక్టర్లు వ్యతిరేకిస్తూ గురువారం జిల్లా అంతటా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. తమ బలమైన అభ్యంతరాలు, స్పష్టమైన సాక్ష్యాలను ఎత్తిచూపుతున్న అధికారుల తీరు నిరుత్సాహకరంగా ఉందని జూడాలు పేర్కొన్నారు.

నిధులు మంజూరు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి నిధులు మంజూరు అయ్యాయి. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూ. 25లక్షల ప్రొసిడింగ్ పత్రాలను ఎస్సీ కమ్యూనిటీ సంఘ సభ్యులకు అందజేశారు.

మల్లారంలో హరితహారం

నిజామాబాద్ సిటీ: రూరల్ మండలం మల్లారం గ్రామంలో గురువారం డీఆర్‌డీవో చందర్ రాథోడ్, ఎంపీడీవో మల్లేష్‌లు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.

సీఐల బదిలీలు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సీఐల బదిలీలు మరోసారి జరిగాయి. నగరంలోని మూడోటౌన్ ఎస్సై శ్రావణ్ కుమార్, రుద్రూర్ ఎస్సై రవీందర్ సీఐలుగా పదోన్నతి పొందారు. వారు హైదరాబాద్‌లోని సైబర్ క్రైమ్‌కు బదిలీ అయ్యారు. అలాగే నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐగా ఉన్న ఎంవీ సురేందర్ రెడ్డి డీఐజీ ఆఫీస్కు ఆటాచ్ చేయగా, ఇప్పుడు నిజామాబాద్ సీసీఆర్బీకి బదిలీ చేశారు. నిజామాబాద్ పీసీఆర్లో ఉన్న సీఐ కొంక మల్లేష్ను నిర్మల్ సీసీఎస్ కు బదిలీ చేశారు.

బాధ్యతల స్వీకరణ

నగరంలోని నార్త్ రూరల్ సీఐగా వెంకటనారాయణ, టౌన్ సీఐగా నరహరి గురువారం బాధ్యతలు చేపట్టారు.

చంద్రబాబు డబ్బులతోనే రేవంత్‌కు పీసీసీ పదవి



గుండారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న సర్పంచ్‌లు

- కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం అస్తవ్యస్తం
- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ సిటీ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన డబ్బులతోనే రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కున్నాడని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ మండలం గుండారం రైతు వేదికలో గురువారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని, మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో దేశంలోనే ఇప్పుడు నంబర్‌వన్‌గా ఉన్నామని, కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తే రాష్ట్రం ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి మూడుగంటల కరెంట్ చాలన్న రేవంత్‌ను ముక్కు పిండి రైతులకు క్షమాపణ చెప్పేదాక వదలొద్దు' అని అన్నారు. అనంతరం కాలూర్‌లో సొసైటీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాలూర్ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. జెడ్పీటీసీ జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జెడ్పీటీసీ సుమలత పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

సిరికొండ: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు సర్పంచ్‌లు ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు విన్నవించారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను వారు గురువారం కలిసి సమస్యలనువివరించారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ తిర్మల్, సర్పంచ్ గంగాదాసు, తూంపల్లి ఎంపీటీసీ లింగం, బాలయ్య, చింటు, రాజకిషన్ ఉన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటనారాయణ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన ఉండాలి



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

డిచ్‌పల్లి: ఎన్నికల సంఘం నిబంధనలపై బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వో), సూపర్‌వైజర్లు పూర్తి అవగాహన ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలోని మానవతసదన్‌లో గురువారం మండలంలోని బీఎల్‌వోలు, సూపవైజర్లకు ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితా అంశాలపై మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌రెడ్డి శిక్షణ నిచ్చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన కేంద్రం ఏర్పాటు చేశారు. ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు.డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ సంతోష్, ఏఆర్ఐ భూపతిప్రభు, పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యూ అంబేడ్కర్‌భవనంలో బూత్‌లెవల్ ఆఫీసర్‌లకు ప్రత్యేకంగా ఓటరు నమోదు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మంద మకరందు మాట్లాడుతూ.. ఓటర్ల నమోదుపై బూత్ లెవల్ ఆఫీసర్‌లకు అవగాహన ఉండాలన్నారు. డీఎల్‌పీఓ సంజీవ్, తహసీల్దార్‌లు ప్రసాద్, సుదర్శన్, ఆర్ఓ నరేందర్ పాల్గొన్నారు.

ఎడతెరపిలేని వానలు



ఇందల్వాయి మండలంలో కోతకు గురైన రోడ్డు

డిచ్‌పల్లి/ధర్పల్లి/ఇందల్వాయి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గత నాలుగు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు మండలాలు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ఇళ్లు దెబ్బతిన్నాయి. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. దెబ్బతిన్న ఇళ్లను స్థానిక అధికారులు పరిశీలించారు.

ఇందల్వాయి మండలంలో బుధవారం రాత్రి 116.4 మిమీ.ల భారీ వర్షపాతం నమోదైంది. లింగాపూర్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాత్రిపూట రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడక్కడ రోడ్లు కోతకు గురయ్యాయి. మోపాల్ మండలంలోని పలు గ్రామాల చెరువులను ఎంపీడీవో లింగం నాయక్ సర్పంచులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

పీఎఫ్ కమిషనర్‌కు వినతి

నిజామాబాద్ సిటీ: తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా పెన్షనర్లు గురువారం పీఎఫ్ కమిషనర్‌ను కలిసి వినతి ఇచ్చారు. ఢిల్లీలో నేషనల్ ఎజిటేషన్ కమిటి అధ్యక్షుడు అశోక్ దావత్ చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపేందుకు పీఎఫ్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మెమోరాండం సమర్పించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,200	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,425		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	35	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	110
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	70	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	35	60	గోబిపువ్వు	35	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	30	50
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-10.00, 7.00,10.30 - హత్య(తెలుగు)-1.40 హిడింబ(తెలుగు)-4.20
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-10.00 ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-1.10 అన్నపూర్ణ ఫొటో స్టూడియో(తెలుగు)-4.40 హిడింబ(తెలుగు)-7.40 కాజల్ కార్తీక(తెలుగు)-10.35
స్క్రీన్-3	హిడింబ(తెలుగు)-10.20 ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-4.00 బేబి-2023(తెలుగు)-1.00,7.30, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బార్బీ(ఇంగ్లీష్)-10.35 హెర్‌చాప్టర్-1(తెలుగు)-1.15 బేబి(తెలుగు)- 3.40,7.10, 10.40
స్క్రీన్-2	ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)-10.30,2.30, 6.30,10.30
స్క్రీన్-3	బేబి(తెలుగు)-10.40 బార్బీ(ఇంగ్లీష్)-2.10,7.40 అన్నపూర్ణ ఫొటో స్టూడియో(తెలుగు)-4.50 మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.20
స్క్రీన్-4	సామజవరగమన(తెలుగు)-1.35 హిడింబ(తెలుగు)-4.35, 10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	హత్య(తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి